ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -125 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 19 ఫిబ్రవరి 2025

## ఆక్వాలో టెక్నాలజీ జోడిస్తే
# మంచి ఫలితాలు..!

**రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్**

**ఆక్వాలోనూ ప్రకృతి సేద్యం సాధించాలి**

**ఆక్వాటెక్ ముగింపు ఉత్సవంలో సిఎం చంద్రబాబు**



అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి : టెక్నాలజీ వాడకంతో అక్వా రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్గా నిలుస్తుందన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్ధతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్రేట్ సాధ్యమేనన్నారు. మిగతాది 2లో...

# కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్ట్

- తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు.. వైసీపీ అధినేత జగన్
- గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి వ్యవహారంపై సత్యవర్ధన్ ఫిర్యాదు
- వంశీ తప్పులేదని న్యాయమూర్తి ముందు సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చాడన్న జగన్



అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మిగతాది 2లో...



# కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

**తర్పణాలు వదిలి వస్త్రదానం చేసిన పవన్**

**కుంభమేళాకు రావడం అదృష్టమని వ్యాఖ్య**

ప్రయాగ్రాజ్,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో పర్యటించారు. మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. ప్రయాగ్రాజ్లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మిగతా 2లో...

## వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ
# జాబితాను రూపొందించండి

**పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష**

**జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులతో వర్క్ షాప్**

**గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం**

అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి : ఉపాధ్యాయుల బదిలీల విషయంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ జాబితాలను రూపొందించాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేశ్ ఇవాళ సమీక్ష నిర్వహించారు. జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులకు వర్క్ షాప్ నిర్వహించి వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. మిగతాది 2లో...



# అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు పెట్టండి

**: ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు**

**రాష్ట్రంలో మొత్తం పోలీస్ స్టేషన్ల సంఖ్య 1,392**

**1,001 స్టేషన్లలోనే సీసీ కెమెరాల ఏర్పాటు**

**సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలన్న హైకోర్టు**





2లో

# పలు యూనివర్సిటీలకు విసిల నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ నజీర్**

అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి : ఆంధ్రప్రదేశ్లోని పలు యూనివర్సిటీలకు వైఎస్ ఛాన్సలర్లను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ నియమితులయ్యారు. రాజశేఖర్ ప్రస్తుతం ఐఐటీ ఖరగ్పూర్లో మ్యాథ్స్ ప్రొఫెసర్గా చేస్తున్నారు. కాకినాడ జేఎన్టీయూ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్కె ప్రసాద్ను నియమితులయ్యారు. మిగతాది 2లో...



# ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఈ-కేవైసి ప్రక్రియ

**గతేడాది దీపం పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో మంత్రి నాదెండ్ల సమావేశం**

అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి : ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు దీపం-2 పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకంలో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారు. వినియోగదారులు సిలిండర్ డెలివరీ సమయంలో నగదు చెల్లిస్తే, ఆ తర్వాత ప్రభుత్వం రీయింబర్స్ మెంట్ చేస్తుంది. కాగా, ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలోని సివిల్ సప్లై భవన్లో మిగతాది 2లో...



## కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా
# జ్ఞానేశ్ కుమార్

**అర్ధరాత్రి దాటిన తరవాత రాష్ట్రపతి ఉత్తర్వులు**



5లో

# పాపులారిటీ ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా

**సభ్య సమాజం అంగీకరిస్తుందని అనుకుంటున్నారా**

**యూ ట్యూబర్ రణ్వీర్ అల్హాదియాకు సుప్రీం మొట్టికాయలు**

5లో



## అది మహాకుంభ్ కాదు...
# మృత్యుకుంభ్

**: మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు**

**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా**

**కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందన్నమమతా బెనర్జీ**

**కానీ సామాన్యులు కుంభమేళాకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన**



2లో

# అది మహాకుంభ్ కాదు... మృత్యుకుంభ్

## : మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు



ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :
ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అది మహా కుంభ్ కాదు... మృత్యు కుంభ్ అని అభివర్ణించారు. కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందని, పవిత్ర గంగమ్మ తల్లి అంటే తనకు పూజ్యభావం ఉందని తెలిపారు. కానీ యూపీలో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసిందని, సామాన్యులకు కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని మమతా విమర్శించారు. కుంభమేళాలో సంపన్నులు రూ.1 లక్ష ఖర్చు చేసి టెంట్లు సొంతం చేసుకుంటున్నారని, కానీ పేదవాళ్లు అంత ఖర్చు చేయగలరా? అని ప్రశ్నించారు. తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని తెలిసినప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేశారు? అని యోగి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఓ ప్రణాళిక లేకుండా ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మమతాబెనర్జీ ధ్వజమెత్తారు.

## అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు పెట్టండి

### : ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :
రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1,392 పోలీస్ స్టేషన్లు ఉంటే... కేవలం 1,001 స్టేషన్లలోనే సీసీ కెమెరాలు ఎందుకు పెట్టారని ప్రశ్నించింది. మిగిలిన స్టేషన్లలో కెమెరాలు ఎందుకు పెట్టలేదని నిలదీసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అన్ని పీఎస్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న సీసీ కెమెరాల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. జైళ్లలో ఉన్న సీసీ కెమెరాల పనితీరుపై కూడా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గతంలో కూడా పీఎస్ లు, జైళ్లలో సీసీ కెమెరాలపై హైకోర్టులో విచారణ జరిగింది. అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అప్పట్లోనే హైకోర్టు ఆదేశించింది. అయితే, పీఎస్ లు, జైళ్లలో సీసీ కెమెరాలను అమర్చినప్పటికీ నిర్వహణ, సాంకేతిక కారణాల కారణంగా చాలా కెమెరాలు పని చేయడం లేదు. దీంతో, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలులో పురోగతి లేదంటూ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలయింది. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి మరోసారి కీలక ఆదేశాలను జారీ చేసింది.

## కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

(మొదటి పేజి తరువాయి)
ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా తండ్రి వెంటే ఉన్నాడు. ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా గంగానదికి పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి పవన్ కళ్యాణ్ దంపతులు హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఇది మనందరికీ గొప్ప అవకాశం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మనం భాష లేదా సంస్కృతి విషయంలో భిన్నంగా ఉండవచ్చు, కానీ ఒక మతంగా, మనం అంతా ఒక్కటే. మహా కుంభమేళాను నిర్వహించినందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ఇక్కడికి రావాలనేది చాలా దశాబ్దాలుగా నాకున్న అతిపెద్ద కోరిక. ఈరోజు, నాకు ఇక్కడికి వచ్చే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.మహా కుంభమేళాలో భక్తుల ప్రవాహం ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం నాడు కూడా దాదాపు 1.35 కోట్ల మంది స్నానాలు చేశారు. ఇప్పటివరకు 54.31 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా నుండి భక్తులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరోవైపు, మహా కుంభమేళా మీదుగా ప్రతి గంటకు 8 కి పైగా విమానాలు ఎగురుతున్నాయి. ఈ క్రమంలో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు ఏరియల్ వ్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాయి.

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం, సింఘానియా గ్రూప్ మధ్య ఒప్పందం

అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :
విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, సులోచనా దేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్ మధ్య ఒప్పందం జరిగింది. తిరుపతి జిల్లాల్లోని 14 పాఠశాలల్లో మార్పులు తీసుకురావాలని నిర్ణయించారు. బోధనలో నాణ్యత, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, విద్యా నైపుణ్యాల శిక్షణ అందించనున్నారు. ఐదేళ్లలో లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని నిర్ణయించారు. అనంతరం అమరావతి, విశాఖ, కాకినాడకు కూడా సింఘానియా ట్రస్ట్ సేవలు విస్తరించనున్నారు. ఒప్పందం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఏపీ విద్యారంగాన్ని దేశంలో నెంబర్ వన్ చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కేజీ టు పీజీ విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. కాలేజి విద్య పూర్తవగానే ఉద్యోగం వచ్చేలా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా శిక్షణ ఇస్తామని వెల్లడించారు.

## వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ జాబితాను రూపొందించండి

త్వరలో చేపట్టనున్న డీఎస్సీ నిర్వహణ సన్నద్ధతపైనా సమావేశంలో కూలంకషంగా చర్చించారు.
జూనియర్ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం
జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాలు పెంచాలనే డిమాండ్ పై సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో నూతన సిలబస్ ను ప్రవేశపెట్టనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జూనియర్ లెక్చరర్ల బదిలీలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఈ నెల 20వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కలిసి మంత్రి నారా లోకేశ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించనున్నారు. జీవో 42 ద్వారా జరిగిన విధ్వంసంపై సమావేశంలో చర్చించారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని జీవో 42 ద్వారా జరిగిన నష్టాన్ని భర్తీ చేసేలా పాలసీని రూపొందించాలని, అలాగే ఎయిడెడ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశించారు.నైపుణ్య గణనకు నిపుణుల సలహాలు స్వీకరించండినైపుణ్య గణన కార్యక్రమంపైనా ఈ సమావేశంలో చర్చించారు. నిపుణుల సలహాలతో నైపుణ్య గణన కార్యక్రమాన్ని మరింత సమర్థంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. స్కిల్ సెన్సెస్ ను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసంధానించాలని సూచించారు. యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్థాయిలో జిల్లా ఉపాధి కల్పనా అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, సీడ్ యాప్ పరిధిలో ఉన్న జిల్లా మేనేజర్ విధులను సమగ్రంగా పరిశీలించి ఏకీకృత వ్యవస్థ తీసుకురావాలని ఆదేశించారు.

## పలు యూనివర్సిటీలకు విసిల నియామకం

ఆయన ప్రస్తుతం వరంగల్ నిట్‌లో సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. యోగి వేమన యూనివర్సిటీకి వీసీగా ప్రొఫెసర్‌గా పి.ప్రకాశ్‌బాబును నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బయో టెక్నాలజీ సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వీరంతా మూడేళ్ల పాటు ఆయా వర్సిటీలకు వీసీలుగా పనిచేయనున్నారు.
తిరుమల పద్మావతి మహిళా యూనివర్సిటీ – ఉమఆదికవి నన్నయ యూనివర్సిటీ–ప్రసన్న శ్రీ రాయలసీమ యూనివర్సిటీ –వెంకట బసవరావుఅనంతపురం జేఎన్టీయూ వర్సిటీ– హెచ్.సుదర్శనరావు వీక్రమ సింహపురి వర్సిటీ– అల్లం శ్రీనివాసరావుమ చిలీపట్నం కష్టా యూనివర్సిటీ – కె.రాంజీ

# ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఈ-కేవైసి ప్రక్రియ

(మొదటి పేజి తరువాయి)
రాష్ట్ర స్థాయి ఆయిల్ మార్కెటింగ్ ప్రతినిధులు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 'సూపర్–6' హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు.
ముఖ్యంగా ప్రతి ఆడబిడ్డకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామనే హామీని నెరవేర్చే లక్ష్యంతో "దీపం–2" పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2024 నవంబర్ 1న దీపం–2 పథకాన్ని ప్రారంభించారని... ఇప్పటిదాకా 93 లక్షల గ్యాస్ బుకింగ్స్ జరిగాయని... వినియోగదారుల ఖాతాల్లో రూ.714.57 కోట్ల రూపాయల నగదు జమ చేశామని చెప్పారు.
కాగా, దీపం–2 పథకం సద్వినియోగం కోసంఈ–కేవైసి ప్రక్రియను అమలు చేయాలని, గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ డెలివరీ చార్జీలు వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడానికి, పథకాల అమలులో పారదర్శకత పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు.

24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7508 కోట్లు జమ చేశాం: నాదెండ్ల

విజయవాడలోని సివిల్ సప్లై భవన్ లో రైస్ మిల్లర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మాట్లాడుతూ... 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రూ. 7522 కోట్ల రూపాయల విడుదల చేశామని చెప్పారు. 24 గంటల్లోనే రూ.7,508 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. టెక్నాలజీ వాడకంతో తొలిసారిగా వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోలు (7337359375) చేశామని వివరించారు. కాగా, మధ్యాహ్న భోజనం, వెల్ఫేర్ హాస్టళ్లకు మంచి బియ్యం అందించనున్న ప్రభుత్వం నిర్ణయం పట్ల రైస్ మిల్లర్స్ హర్షం వ్యక్తం చేశారు

# కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)
వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని చెప్పారు. నాడు గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి జరగగా... అందులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని జగన్ గుర్తుచేశారు.అదే సత్యవర్ధన్ న్యాయమూర్తి వద్ద వాంగ్మూలం ఇస్తూ.. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పారన్నారు. అయినప్పటికీ వంశీపై ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభితో నాటి గన్నవరం ఎమ్మెల్యే వంశీని అత్యంత దారుణంగా తిట్టించారని జగన్ ఆరోపించారు. అసభ్య పదజాలంతో తిడుతూ పట్టాభి రెచ్చగొట్టారని చెప్పారు. గన్నవరం వెళ్లి సవాళ్లు విసిరారని గుర్తుచేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం పట్టాభి రెచ్చగొట్టడమేనని వివరించారు. పోలీసులు లాఠీచార్జి చేసి అందరినీ చెదరగొట్టారని వివరించారు. ఆ సమయంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ పోలీసులు పక్షపాతం చూపించలేదని, రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారని జగన్ తెలిపారు.అప్పట్లో చేసిన ఫిర్యాదులో వల్లభనేని వంశీ పేరులేదని గుర్తుచేశారు. ఎందుకంటే దాడి జరిగిన సమయంలో వంశీ అక్కడలేరని వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వల్లభనేని వంశీని టార్గెట్ చేశారని జగన్ ఆరోపించారు. ఎలాగైనా వంశీని ఇరికించాలనే కుట్రతో టీడీపీ ఆఫీసుపై దాడి కేసును రీఓపెన్ చేసి, వంశీని 71వ నిందితుడిగా చేర్చారని తెలిపారు. వంశీ ఎట్టిపరిస్థితిలోనూ బెయిల్ పై బయటకు రాకుండా చూడాలనే ఉద్దేశంతోనే... గన్నవరం ఆఫీసును తగలబెట్టే ప్రయత్నం చేశారని వంశీపై కేసు పెట్టారని జగన్ విమర్శించారు. నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలనే ఉద్దేశంతో తప్పుడు కేసు పెట్టారని జగన్ మండిపడ్డారు.

# ఆక్వాలో టెక్నాలజీ జోడిస్తే మంచి ఫలితాలు..!


(మొదటి పేజి తరువాయి)
ఆక్వాలో ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయని.. ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్ విషయంలో తగు మార్పులు చేయాలని అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సీఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని.. 2029–30నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా
ప్రయాణం సాగాలన్నారు. ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని.. వాటిని రైతులు, ఉత్పత్తి దారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని.. అలా కాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఆక్వాకు ప్రాధాన్యం అనేది తమ అభిమతమన్న సీఎం.. నిబంధనల అమలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని...పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. మూడు రోజుల పాటు విజయవాడలోని హోటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్ చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జిఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు, సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లుతో పాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై ఈ సదస్సుల్లో చర్చించారు. రైతులను చైతన్య పరిచేలా.. టెక్నాలజీ వాడకం పెంచేలా మూడు రోజుల పాటు పలు అంశాలపై ఇక్కడ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. 'ఆక్వా రంగంపై నాకు ప్రత్యేక మైన శ్రద్ధ ఉంది.. మన రాష్ట్రం ఆక్వా సాగుకు అత్యంత అనుకూలం. 2014–19 మధ్య కాలంలో నాడు ఆక్వా రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. రాష్ట్ర జీవీఏ(స్థూల విలువ జోడింపు)లో 8.8 శాతం ఆక్వా వాటాగా ఉంది. వియత్నాం వంటి దేశాల్లో మన కంటే తక్కువ ప్రొడక్షన్ ఉన్నా.. వాల్యుయేషన్?లో వాళ్లు ముందు ఉన్నారు. వియత్నాం ఆక్వా ఉత్పత్తుల్లో 3.9 మిలియన్ టన్నుల ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తూ 3 బిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయి. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. దీనికి పరిష్కారం వేస్ట్ టు వెల్త్. దీని ద్వారా సమస్యలు పరిష్కారం చూపవచ్చు' అని సీఎం అన్నారు '1995లో నాడు ఐటీ అన్నాను.. నేడు ఏఐ అంటున్నాను. మనం టెక్నాలజీని స్వాగతించాలి. ఖర్చులు తగ్గించుకునేందుకు, నాణ్యత పెంచేందుకు ఏఐను ఆక్వారంగంలోనూ విరివిగా వాడాలి. రొయ్యల రైతులు రకరకాల వైరస్‌ల కారణంగా నష్టపోతుంటారు. వీటి సమాచారాన్ని ఏఐ ద్వారా విశ్లేషించి ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందనేది కూడా తెలుసుకోవచ్చు. తద్వారా సరైన మందులతో ముందుగానే తగు చర్యలు తీసుకోవచ్చు. ఏఐ అనేది నేను చెపుతుంటే కొందరు అర్థం చేసుకోవడం లేదు. కానీ తప్పదు ఏఐ టూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకుంటేనే సత్వర ఫలితాలు వస్తాయి. డాటా ఆధారంగా రాబోయే రోగాన్ని ముందే కనిపెట్టి చెప్పవచ్చు. మరోవైపు పంటల ఉత్పత్తితో పాటు.. ప్రాసెసింగ్ ఉంటేనే అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి భవిష్యత్ ఉంటుంది. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా పోత్సాహం అందిస్తుంది' అని సీఎం అన్నారు. 'ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఆక్వా, హార్టికల్చర్, పామాయిల్, కోకో పంటల సాగుతో మంచి ఫలితాలు వస్తున్నాయి. దీన్ని రైతాంగం అర్థం చేసుకుని సాగులో మార్పులు చేయాలి. అలాగే డైరీ మీద కూడా ఎక్కువ మంది ఆధార పడుతున్నారు. సామాన్య ప్రజల ఎకనమిక్ యాక్టివిటీకి పశుసంపద ఉపయోగపడుతుంది. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. ఏ ఆహారం ఎక్కడ ఉత్పత్తి అయ్యింది.. దాని వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. తద్వారా ఆయా పంటలకు,
ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి దానికి అనుగుణంగా ఇప్పటినుంచే పనిచేస్తే ఫలితాలు వస్తాయి' అని ముఖ్యమంత్రి అన్నారు.

## విభజన సమస్యల పరిష్కారానికి ఇదే సమయం

### గట్టిగా పట్టుబడితే కేంద్రం ఇచ్చి తీరుతుంది

### ఇది పవన్ కళ్యాణ్‌కు మాత్రమే సాధ్యం


### మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్



రాజమండ్రి,,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :
ఏపీకి పవన్ కల్యాణ్ ఆశాజ్యోతిగా కనిపిస్తున్నారని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఉండవల్లి.. . ఇప్పుడు రాష్ట్ర అవసరాలు, విభజన హామీలు సాధించుకోవడానికి మంచి అవకాశాలు ఉన్నాయి.. మన రాష్ట్రం మీద ఆధారపడి కేంద్రం వుంది. ఇదే అదును.. ఇప్పుడే డిమాండ్స్ సాధించుకోవాలి.. కాంగ్రెస్ ప్రభుత్వం అయితే లా ప్రకారం వెళ్తుందనే నమ్మకం నాకుంది.. కానీ, విభజన సమయంలో కాంగ్రెస్ తప్పు చేసిందన్నారు.. ఇక, మంచి ఐడియల్ సమయం ఇది.. చంద్రబాబు టాక్టిస్ ఏ వ్యక్తికి ఎవ్వరికీ ఉండరు.. ముక్కుసూటిగా వెళ్లే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయన తలచుకుంటే విభజన సమస్యలు పరిష్కారం అవుతాదనే నమ్మకం నాకుంది.. దీనిపై పవన్ కు లేఖ కూడా రాశాను అని వెల్లడించారు.. విభజన హామీలో 75 వేల 50 కోట్లు రాష్ట్రానికి రావాలి.. దీనిపై పార్లమెంటులో ప్రస్తావించమని కోరాను అన్నారు ఉండవల్లి.. కేంద్రంతో పవన్ కల్యాణ్ మాట్లాడితే పరిష్కారం వుంటుందన్న ఆయన.. పవన్ కల్యాణ్ సాధిస్తారనే నమ్మకం ఉంది.. ఇందులో సాధించడానికి లోక్‌సభకు నోటీసు ఇవ్వాలి.. నోటీసు ఎలా ఇవ్వాలో కూడా లేఖలో పేర్కొన్నాను.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దీనిపై చర్చించదానికి సిద్ధం అని చాలా సార్లు చెప్పారు .. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పార్లమెంటులో చర్చించే నిర్ణయం తీసుకోవాలి.. విభజన బిల్లు పార్లమెంటులో ఆమోదం చేసిన రోజు ఇదే.. 1 లక్ష 42 వేల 600 కోట్లు ఇంకా పంచలేదు. 42 శాతం వాటా తెలంగాణకు వెళుతుందన్నారు.. ప్రభుత్వ రంగ సంస్థలు విభజించ లేదు.. ఎందుకో ఆశ పవన్ కల్యాణ్ మీద వుంది.. గతంలో విభజన హామీలు పై పవన్ ఫాక్ట్స్ ÷రైడింగ్ కమిటీలో 2 గంటలు చర్చించాం.. పవన్ స్పందిస్తే దీని మీద సుప్రీం కోర్టు లో వున్న విభజన కేసులకు తాను తిరగడం తగ్గుతుందన్నారు.. ఇక, తాను పవన్ కల్యాణ్ గురించే మీడియా సమావేశం ఏర్పాటు చేశానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్..

## త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా

### : కేంద్రమంత్రి జాదవ్



మహిళలను ప్రభావితం చేస్తున్న క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు మరో ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి రానుందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. అయితే, ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ టీకాపై పరిశోధనలు పూర్తి కావొచ్చాయని, ట్రయల్స్ కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోందని, ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుంటోందన్నారు. ముప్పై ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తారని తెలిపారు. వ్యాధిని గుర్తించేందుకు డే–కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై కస్టమ్స్ డ్యుటీని రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ టీకా రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను నియంత్రిస్తుందని కేంద్రమంత్రి తెలిపారు.

# ఆటోమొబైల్ మరియు ఆయిల్ అసోసియేషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.




ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 18:
నంద్యాల పట్టణంలో రోజకుంట ఏరియా లో ఆటో మొబైల్ మరియు ఆయిల్ అసోసియేషన్ నూతన కార్యాలయం ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పట్టణంలో గత కొద్ది సంవత్సరాలుగా పదుల సంఖ్యలో ఆటోమొబైల్ మరియు ఆయిల్ వ్యాపారాలు నిర్వహిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ చాలామంది ప్రజలు ఉన్నారని . కానీ వీరికి అసోసియేషన్ లేకపోవడంతో వీరి కష్టాలు ఎవరికీ చెప్పుకోవాలని తెలియక వీరంతా కలిసి ఒక నిర్ణయం తీసుకొని ఈరోజు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని వీరికి ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని ఫిరోజ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ కబీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈరోజు మా కార్యాలయం ఏర్పాటు చేసుకుంటూ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంచితనానికి మారుపేరైన , పట్టణంలో ఏ సమస్య జరిగినా గాని నేనున్నానంటూ ముందుకు వచ్చి అందరికీ అండగా ఉంటున్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ,ఎన్ఎండి ఫిరోజ్ గార్లకు మా అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో మా అసోసియేషన్ సభ్యులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటారని ఆశిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 39 వ వార్డు టిడిపి ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, ఆటోనగర్ ప్రెసిడెంట్ జాకీర్, అడ్వకేట్ ఖలీల్ , అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బచ్చు ఆనంద్, సెక్రటరీ ముల్లా అబ్దుల్ అజీస్ , ట్రెజరర్ వెంకటరమణ రావు , ఈసి నెంబర్లు మంచా పద్మనాభ రావు , ఈపూరు చంద్ర మోహన్ , షేక్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నుల బడ్జెట్ కాదు- సామాన్యుల కోసం బడ్జెట్ కావాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 18:
కేంద్ర ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కోసం ఉందని సామాన్యుల సంక్షేమం మరిచి సామాన్యులపై భారాలు వేయడమే పనిగా పెట్టుకుని పేదల నడ్డి విరుస్తున్న బడ్జెట్ కి కొన్ని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని సిపిఎం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఎం నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్,నరసింహ, వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు జైలాన్,శివ, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు, శ్రీను,




నరసింహ లతోపాటు మరో 40 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా. నరసింహులు అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధ రంగాలకు కేటాయింపులు పెంచాలని,జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి 50% కేటాయింపులు పెంచాలని,మున్సిపల్ పట్టణంలో ఉపాధిహామి పథకం ప్రారంభించాలని,దళిత, గిరిజన సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని,జి.డి.పిలో ఆరోగ్యానికి 3%, విద్యారంగానికి 6% కేటాయింపులు పెంచాలని, ప్రజాపంపిణీ కేటాయింపులు పెంచి, ఆహారభద్రత చట్టాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ ఆస్తులను ప్రవేటు రంగానికి బదలాయించటాన్ని ఆపాలని,భీమా రంగంలో 100% ఎఫ్డిఐలను ఉపసంహరించాలని, రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలని, కేంద్ర ప్రయోజిత పతకాలకు కూడా నిధులను పెంచాలని,కేంద్రం రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్ చార్జీలను రద్దుచేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన నంద్యాల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర జరిగే నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమంలో పట్టణంలోని మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలనువెంటనే పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 18:
రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి కి డిమాండ్ల కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేసు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణఅధ్యక్ష కార్యదర్శులు రంజిత్ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కరించాలని,మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి



బాధ్యతలు ఉండాలి. ప్రైవేట్ కంపెనీ/ఏజన్సీలకు అప్పజెప్పా కుండా అవుట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ లో ఎన్కాష్మెంట్ మరియు మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలని ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచిజనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలని ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి,గత 15 సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్లకు వేతనాలు పెంచలేదు సత్వరం వీరి వేతనాలు పెంచాలని,ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, పరిశుద్ధ కార్మికులకు పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు ఇవ్వాలని, పై నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల నాయకురాళ్లు మస్తాన్ శివరాముడు చిట్టెమ్మ చిన్నమ్మ రాణి. వరలక్ష్మి సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆ లింగం ...గుట్టకు దారి వదలండి.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 18:**
ఆ లింగం... గుట్టకు దారి వదలండి అని ఉన్నత స్థాయి అధికారి ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది దేవస్థానానికి సంబంధించిన 226 సర్వేనెంబర్ నుండి ప్రైవేటు వ్యక్తికి చెందిన పంట పొలానికి( లింగం... గుట్టకు) దారి వదలాలని అక్కడ శివరాత్రి పర్వదిన సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేస్తారని ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలుస్తుంది. కొన్ని సంవత్సరాల నుంచి ఆలయ భూమి నుండి రహదారి కోసం చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు మరలా కొత్తగా అన్నదానం పేరుతో దారి ఏర్పట్టుకోవడానికి ఒక ఉన్నత స్థాయి అధికారి మార్గము ఏర్పాటు చేయిస్తున్నారన్న విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆలయ భూమిలో పార్కింగ్ కోసం స్థలాన్ని ఎంపిక చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వాహనాల రాకపోకల సందర్భంగా దుమ్ము ధూళి వచ్చే అవకాశం ఉంది, మరి అలాంటి ప్రదేశంలో లోపట అన్నదానం చేస్తామని దస్త్రాలు ముందుకు కదిలించడం.. ముందుచూపుగా రాజ మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడమేనని ఆరోపణలు వినవస్తున్నాయి. క్షేత్రం చుట్టుపక్కల వివిధ రకాల కులాలకు సంబంధించి స్వచ్ఛందంగా అన్నదాన సత్రాలు నిర్వహిస్తుంటే లింగం గుంటకు మాత్రం ఆలయ భూమిలో దారిస్తే అక్కడ అన్నదానం చేస్తారని అధికారులు వత్తాసు పలకడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ఆ ఉన్నత స్థాయి అధికారికి స్థానిక దేవాలయ శాఖ అధికారులు వత్తాసు పలుకుతారా లేక ఆలయ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతారా అనేది నేడు జరిగే అన్ని శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో తేలనున్నట్లు సమాచారం.

# గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి.

**-జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 18:**
ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం రుద్రవరం మండలం బీరవోలు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్సయాక్షన్స్ డేటా ఎంట్రీ కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ ఏడీ జయరాజ్, మండల తాసీల్దార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామంలో నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి అభ్యంతర లేని ధ్రువీకరణ మంజూరు విషయంపై సంబంధిత స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ం

# రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతాం

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 18:
అత్యవసర వైద్య చికిత్సల కోసం నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చే వారి కోసం త్వరలో రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కేసీ కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ సమూహంలో ఏర్పాటు చేయబోయే రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి ఇంజనీర్లు, కమిటీ సభ్యులకు సూచనలిచ్చారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనిరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే భవన మరమ్మత్తు ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయో స్వయంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ట్రెజరర్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాం రెడ్డి, మున్సిపాలిటీ ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.ం

# అరటి తోటలు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 18:
సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో అరటి తోటలు, పూల తోటల నర్సరీని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. మంగళవారం సిరివెళ్ల మండలం మహాదేవపురం, బోయలకుంట్ల గ్రామాలలోని అరటి తోటలు, పూల, కూరగాయల తోటల నర్సరీని పరిశీలించారు. రైతుల పొలాలను సూపర్ చెక్ చేస్తూ ఏ మొక్కలను పెంచుతున్నారనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. బోయలకుంట్ల గ్రామంలో జింక నారాయణ, లక్ష్మీ దంపతుల పూల, కూరగాయ తోటల నర్సరీలను పరిశీలిస్తూ మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండడంతో కలెక్టర్ ప్రశంసిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.

# బీసీ లోన్ కుదరఖాస్తు చేసుకున్న వారితో బ్యాంక్ అధికారుల సమావేశం.



ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు ఫిబ్రవరి 18:
దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలను చెందినబీసీ కార్పొరేషన్ ద్వారా లోన్ కు దరఖాస్తుచేసుకున్న వారికి ఈ నెల 19 తేదీన మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు బ్యాంక్ అధికారులతో సమావేశం ఉన్నట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన 20 24 25సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలతో కూడుకున్న బ్యాంకు బ్రాంచ్ ల వారిగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఆమె తెలిపారు దొర్నిపాడుమండలంలోని 11 గ్రామ పంచాయతీలకు సంబంధించి జిల్లా వెనుకబడిన సహకార సంఘం స్వయం ఉపాధి పథకాల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న కాపు బలిజ ,తెలగ ,ఒంటరి ,కులాల వారికి ఈనెల 19 ఉదయం 10 గంటలకు సమావేశానికి తప్పక లబ్ధిదారులు హాజరుకావాలని ఆమె కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహనీయులజీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.**




ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 18:
ఫిబ్రవరి 18న శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగాడోన్ పట్టణంలోని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో శ్రీ శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.శ్రీరామకృష్ణ పరమహంస ఫిబ్రవరి 18 – 1836 బెంగాల్ లో జన్మించారు. తల్లిదండ్రులు భుబీరామ చటోపాధ్యాయ, చంద్రమణి దేవి. ఈయన అసలు పేరు గదాధర చటోపాధ్యాయ.చిన్ననాటినుండే భక్తి ఎక్కువ ఈయనలోని తేజస్సును గ్రహించిన శ్రీ తోతాపురి యోగి తన శిష్యుడుగా ఎంచుకొని శ్రీరామకృష్ణపరమహంసగా పేరు మార్చారు. ఆధ్యాత్మికంగా అనేక ఉపన్యాసాలతో ప్రజలను చైతన్య పరిచారు. భక్తినే ముక్తికి సాధనగా ఎంచుకొని భక్తి భావముతో అనేకమంది అజ్ఞానుల యొక్క జీవితాలను సరిదిద్దినటు వంటి మహానుభావులు శ్రీ రామకృష్ణ పరమహంస.తన శిష్యుడిని వివేకానందునిగా మార్చిన ఘణత ఈయనకే దక్కుతుంది.ఈ శిష్యగ్రీసరుడు గురువు పేరు మీద స్థాపించిన రామకృష్ణమఠం ఇప్పటికి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుంది.శ్రీరామకృష్ణ పరమహంస గారు సమాజ అభ్యున్నతికి ఎన్నో విలువైన సందేశాలనుఇచ్చారు. అన్నిమతాల సారాంశం ఒక్కటేనని, మానవసేవయే మాధవసేవ అని సందేశమిచ్చారు. ఒక గమ్యాన్ని చేరడానికి అనేక మార్గాలు ఉన్నట్లు భగవంతున్ని చేరడానికి మతాలు కూడా ఒక మార్గం అని తెలియజేసిన మహానుభావులు. విధ్యార్థి దశ నుండే ఆధ్యాత్మిక భావనలు అలవరచుకొని దేశానికి సేవ చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయండి.

**-2025-26 పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కింద 11,972 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







ఆంధ్రప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 18:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ పథకాల రుణ మంజూరుపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రవీంద్ర కుమార్, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, కెనరా బ్యాంక్ రీజనల్ హెడ్ సుశాంత్ కుమార్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. వెంకటరమణ, కేడీసీసీ బ్యాంక్ రీజనల్ మేనేజర్ విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాల మంజూరులో కొంతమేర ప్రగతి సాధించారని... పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని కూడా మార్చి 15వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని బ్యాంకర్లను సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం, పీఎం సూర్యఘర్, స్టాండ్ అప్ ఇండియా, పిఎంఈజిపి, ముద్ర లోన్స్ తదితర పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నారని నిర్దేశిత లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చేతివృత్తుల వారికి శిక్షణ ఇస్తున్నామని సంబంధిత వ్యక్తులందరికీ బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు.
ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ బిసి రుణాల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలన్నిటినీ పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను అందించి తోడ్పాటు ఇవ్వాలన్నారు. 5 లక్షల యూనిట్ల మంజూరు కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అర్హత సాధించకపోతే రెండు లేదా మూడు లక్షలకు మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే బ్యాంకర్లను సూచించారు.నాబార్డ్ ద్వారా 2025–26 సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కింద 11,972 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు.

# ప్రజా సమస్యల పై పోరాట కమిటీ కార్యవర్గ ఎన్నిక.



ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 18:
నంద్యాల పట్టణము లోని నంద్యాల ప్రజా సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో నంద్యాల జిల్లా నందు అనేక సామాజిక సమస్యలు ఉన్నాయి ,ఆ సమస్యల భాదితులు ఎక్కడికి వెళ్ళాలో,ఎవరిని సంప్రదిస్తే తమ సమస్య పరిష్కారం లభిస్తుందో తెలియక చాల మంది భాదితులు ఇబ్బంది పడుతున్నా విషయాన్ని గుర్తించి నంద్యాల లో ఉన్న వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రజా సమస్యల పై పోరాట కమిటీ అనే ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా ,ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడం జరిగింది. ఈ కమిటీ అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా,కుల మతాలకు అతీతంగా పని చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది అని తెలిపారు.
వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా
1 ఆకుమాళ్ల రహీమ్ ,( అల్ మద దు ఫౌండేషన్ చైర్మన్).
2. రఫీ ,(పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు)
3. గౌరవ అధ్యక్షులు గా మన్నెం జానయ్య(క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి).
4.గౌరవ సలహా దారుడు గా అడ్వకేట్ షేక్. రియాజ్ , (డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు )
5 అధ్యక్షులు గా సయ్యద్ మహబూబ్ భాష (జానో జాగో జాతీయ కార్యదర్శి).
6.ప్రధాన కార్యదర్శి గా శివ రామి రెడ్డి ( సాంస్కృతిక విభాగం కన్వీనర్),
7 .ఉపాధ్యక్షులుగా అర్షద్ (విజిటబుల్ మార్కెట్ ప్రెసిడెంట్),
.యేసు దాసు,( క్రిస్టియన్ జేఏసీ సభ్యులు),సత్య నారాయణ ( చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు).
8 సహాయ కార్యదర్శులు గా వాహిదా,, అల్తఫ్, దారం మధు బాబు.
9.కోశాధికారిగా మొహమ్మద్ అయ్యూబ్ హుస్సేన్, ఈ కమిటీ నీ భవిష్యత్తులో కలిసి పని చేయడానికి ముందుకు వచ్చే ప్రజా సంఘాల నాయకులు కు ,అన్ని కుల సంఘాల నాయకులు కలుపుకొని విస్తరించడం జరుగుతుంది. ఉత్సాహం ఉన్న ఎవరైనా మా సంఘంలో కలిసి పనిచేయడానికి వస్తే ఆహ్వానిస్తామని కమిటీ పెద్దలు తెలిపారు.
ఇందులో భాగంగా కార్యాచరణలో మొదటగా ఉర్దూ జూనియర్ కళాశాలకు భాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తుల బిల్డింగ్ లో (మాజీ ఇక్రా స్కూల్ ) నందు ఏర్పాటు చేయడం కొరకు.
రెండవ అంశం గా క్రిస్టియన్ మైనార్టీ లకు స్మశాన స్థలం కేటాయింపు కొరకు,మూడవ అంశం గా సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయాలని పోరాటం చేయాలని ప్రస్తుతం ఈ మూడు అంశాల పైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

# రంజాన్ చంద్రుడు సీ.ఎం చంద్రబాబు కు కృతజ్ఞతలు.!

**-ఇమాములు, మౌజన్లకు 6 నెలల గౌరవ వేతనం రూ. 45 కోట్లు విడుదల.**

**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 18:
రాష్ట్రంలోని మైనార్టీలకు ఇచ్చిన హామీలను ప్రణాళికా బద్ధంగా అమలుకు చర్యలు చేపడుతూ మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని 5000 మంది ఇమాములు,5000 మంది మౌజనులకు లబ్ధి చేకూరుస్తూ గత ప్రభుత్వం నిలిపివేసిన గౌరవ వేతనాలను చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేయడంపై సీఎం చంద్రబాబు కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా అనగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేసేందుకు అన్ని చర్యలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇమాములకు,మౌజాన్లకు గౌరవ వేతనం చెల్లింపుకు టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు శ్రీకారం చుట్టారని, అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక పక్క చెల్లింపుల్లో జాప్యం, మరోపక్క నెలల తరబడి చెల్లింపులు నిలిపివేశారని అన్నారు. ఎన్నికలకు ముందు తాము ఎదుర్కొంటున్న సమస్యను ఇమాములు, మౌజాన్లు చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారని అన్నారు.అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆ హామీని నెరవేర్చేందుకు రూ. 45 కోట్లు విడుదల చేసి 6 నెలలకు సంబంధించిన జీతాల చెల్లింపుకు నిధులు విడుదల చేయడం పట్ల సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో రంజాన్ ఏర్పాట్లకు సంబంధించి కూడా ఉపవాస రోజుల్లో మసీదులు, దర్గాలు ఈద్గాలలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలకు ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకుని వెళ్తున్నాం

**రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి**



పత్తికొండ ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :
రాష్ట్రంలో అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు..
మంగళవారం పత్తికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణం నందు వీరబ్రహ్మేంద్ర స్వామి తిరుణాల సందర్భంగా పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి -20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు..
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకొని వెళ్లాలనే ఆలోచనతో అటు పోలవరం ఇటు అమరావతి మౌలిక సదుపాయాలకు సంబంధించిన రోడ్ల మరమ్మతుల పనులు అన్నిటిలోనూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు...
యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని మంత్రి పేర్కొన్నారు... యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను పత్తికొండ ఎమ్మెల్యే గారు గత 18 రోజులుగా నిర్వహిస్తున్న పత్తికొండ ప్రీమియర్ లీగ్ కార్యక్రమాలు అభినందనీయమన్నారు... రాష్ట్ర స్థాయిలో జరగాల్సిన కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని మంత్రి పత్తికొండ ఎమ్మెల్యేను అభినందించారు.. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ఏమి చేయలేదన్నారు.. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అటు సంక్షేమంతో పాటు ఇటు అభివృద్ధి పనులు కూడా పరుగులు పెట్టిస్తున్నామన్నారు... 2014 – 2019 సంవత్సరాల మధ్య కాలంలో క్రీడలకు సంబంధించిన స్టేడియం లను ఏర్పాటు చేసామన్నారు.. ఇప్పుడు మరి మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు కొన్ని స్టేడియంలు నిర్మిస్తున్నామన్నారు...
పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం వల్ల వారిలో ఉండే ప్రతిభ బయటికి వస్తుందన్నారు....రానున్న రోజుల్లో ఇంకా పెద్ద స్థాయిలో ఇటువంటి ఆటల కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు చేపడతామన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు మాట్లాడుతూ యువకులలో, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే విధంగా సౌత్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు.. ఈ అంశాన్ని ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యే స్ఫూర్తిగా తీసుకొని వారి వారి నియోజకవర్గాలలో ఈ విధమైన ఆటల పోటీలు నిర్వహించాలని తద్వారా విద్యార్థులలో, యువకులలో క్రీడా స్ఫూర్తి ప్రోత్సహించిన వాలవుతారన్నారు.. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ ఇంత పెద్ద స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పత్తికొండ ఎమ్మెల్యే గారిని అభినందించాలన్నారు... ఇటువంటి కార్యక్రమాలు క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు.. విద్యార్థులు, యువకులు అందరూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఉండే ప్రతిభ బయటకు వస్తుందన్నారు... పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు...క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఫ్రెష్ మైండ్ తో చదువుకోవడానికి లేదంటే ఇతర పనులు చేసుకునేందుకు విద్యార్థులకు క్రీడలు చాలా ఉపయోగపడుతాయన్నారు..
తొలుత పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి -20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ (బళ్ళారి %ఎ/ం% పత్తికొండ) టాస్ వేసి మంత్రి, పత్తికొండ శాసనసభ్యులు, ఎస్పీ ప్రారంభించారు...
కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మాజీ మంత్రి కె.యి కృష్ణ మూర్తి , జిల్లా నాయకులు తిక్కారెడ్డి, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రహరీ గోడ సమస్యను పరిష్కరిస్తాం

**: ఎన్ఎండి ఫిరోజ్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 18:
నంద్యాల పట్టణంలోని 28 వ వార్డు నందు గాంధీనగర్ లో సిమెంట్స్ బ్యాంక్ వారు ఏర్పాటు చేస్తున్నటువంటి ప్రహరీ గోడ ఇరుకు కావడంతో స్థానిక ప్రజలు సమస్యను స్థానిక ఇన్చార్జి మాజీ కౌన్సిలర్ కృపాకర్ కి తెలియజేయడంతో వెంటనే నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారికి తెలియజేయడం జరిగింది.. వెంటనే స్పందించిన ఫిరోజ్ గారు సమస్యలను తెలుసుకోవడానికి వచ్చి అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలన్నీ తెలుసుకొని సిమెంట్స్ బ్యాంకుతో మాట్లాడి వారికి కావలసిన వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ... ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారికి గాంధీనగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి జేమ్స్ , జార్జి , శరత్ , దివాకర్ , సలాం , రాజు , 33వ వార్డు ఇన్చార్జి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంపై

## కామెంట్లు చేయడం ఈజీనే... కానీ...!

## : పవన్ కల్యాణ్

**మహా కుంభ్ ను మృత్యు కుంభ్ అని పేర్కొన్న మమతా బెనర్జీ**

**హిందూ మతంపై చాలా సులభంగా కామెంట్లు చేస్తుంటారన్న పవన్**

**ఇతర మతాలపై ఇలా వ్యాఖ్యలు చేయరని వెల్లడి**

**దుర్ఘటనలు జరగాలని ఎవరూ కోరుకోరు కదా అని స్పష్టీకరణ**

**యోగి సర్కారు కుంభమేళాను అద్భుతంగా నిర్వహిస్తోందని కితాబు**

అమరావతి,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :



యూపీలోని ప్రయాగరాజ్ లో కుంభమేళాలో పాల్గొన్న సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను జాతీయ మీడియా పలకరించింది. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మహా కుంభ్ ను మృత్యు కుంభ్ గా అభివర్ణించడం పట్ల పవన్ స్పందించారు. ఈ వ్యాఖ్యలు చాలా తప్పు అని ఖండించారు. "సనాతన ధర్మంపై, హిందూ ధర్మంపై చాలా సులభంగా వ్యాఖ్యలు చేస్తుంటారు... అదే మన నాయకులతో వచ్చిన సమస్య. వారు హిందూ మతంపై చేసినంత సులభంగా ఇతర మతాలపై వ్యాఖ్యలు చేయరు. ఇలాంటి ధోరణి ఉన్న నాయకులతో కష్టమే. తమ వ్యాఖ్యలతో కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నామని వాళ్లు తెలుసుకోరు. కుంభమేళాలో కొన్ని ఘటనలు జరిగాయంటే అది నిర్వహణా వైఫల్యం అనలేం. కోట్లాది మంది తరలివచ్చే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఏ ప్రభుత్వానికైనా అత్యంత క్లిష్టమైన సవాల్ గా నిలుస్తుంది. దుర్ఘటనలు, దురదృష్టకర ఘటనలు జరగాలని ఎవరూ కోరుకోరు కదా. నాకు తెలిసినంతవరకు యోగి ప్రభుత్వం కుంభమేళాను అద్భుతంగా నిర్వహిస్తోంది. కొన్ని సంఘటనలు జరగడం దురదృష్టకరం.ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఎంతో రాజకీయ అనుభవం ఉన్న నేతలకు చెబుతున్నాను. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని నా అభిప్రాయం" అంటూ మమతా బెనర్జీ వ్యాఖ్యలను పవన్ తప్పుబట్టారు.

# పోలీసులపై జగన్ వ్యాఖ్యలు సరికాదు

## పోలీస్ అధికారుల సంఘం నేతల ఆగ్రహం



విజయవాడ,,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: మాజీ సీఎం జగన్ పోలీసులపై బెదిరింపు వ్యాఖ్యలు మానుకోవాలని ఏపీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు హితవు పలికారు. పోలీసులనుద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని, పోలీసు అధికారులు రిటైర్ అయిన తర్వాత కూడా వారిని తీసుకొచ్చి బట్టలూడదీసి నిలబెడతామని మాట్లాడటం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా బెదిరింపుగా వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు గత ఎనిమిది నెలల కిందట తమ ప్రభుత్వంలో పని చేసిన వారేననే విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాలకు, వర్గాలకు, రాగద్వేషాలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రాజకీయ లబ్ది కోసం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారి పోయిందని వ్యాఖ్యానించడం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పోలీసులు ఎప్పుడూ చట్టానికి, ధర్మానికి, న్యాయానికి, సత్యానికి సంకేతాలైన ఆ నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తారని స్పష్టం చేసారు. చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించని వారికి సెల్యూట్ చేయరన్నారు. జగన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని జిల్లా జైలులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ములాఖత్‌లో మంగళవారం.. జగన్ కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వంశీని తప్పుడు కేసుల్లో అన్యాయంగా ఇరికించారని ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

---

## పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

ఏలూరు,,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: ఉభయగోదావరి జిల్లాలో పట్టభద్రులు ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులను గెలిపించాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు అండగా వుండే అభ్యర్థి, నిరుద్యోగ యువతి యువకుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం స్వార్థపరుడు నిజాయితీపరులు పోరాట యోధులు దిడ్ల వీర రాఘవులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జన విద్యానవేదిక జిల్లా నాయకులు ప్రత్తి వీరాస్వామి, ప్రతివాడ నాగేంద్ర, శివాజీ, నర్మాల నారాయణ రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

---

# మిర్చిరైతుల సమస్యలపై జగన్ ఆరా

## నేడు గుంటూరులో పర్యటించనున్న వైకాపా అధినేత



గుంటూరు,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: మిర్చి రైతుల సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం గుంటూరు మిర్చి యార్డ్‌లో వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటించనున్నారు. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.. మిర్చికు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతుల్ని కలుసుకోవడానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్‌కి వస్తున్నారని తెలిపారు. మిర్చి ధరలు తగ్గిపోవడంతో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని.. కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలైన రైతుల పంటలకు గిట్టుబాటు ధర లేదని.. ధాన్యాన్ని రూ.1300 రూపాయలకే అమ్ముకున్నారని.. పత్తి నాలుగు వేల రూపాయలకు కొనే దిక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా

## కోరం లేక ఎన్నిక రద్దు

తుని ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :

: తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో నాలుగోసారి ఎన్నికను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మళ్ళీ ఎన్నిక ఎప్పుడనేది త్వరలో నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్‌కు పరిస్థితి వివరించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. అయితే వైస్ చైర్మన్ ఎన్నికకు టీడీపీ కౌన్సిలర్లు ప్రతీ సారీ హాజరవుతున్నప్పటికీ ఓటమి భయంతో వైసీపీ కౌన్సిలర్లను రహస్య ప్రాంతాల్లో దాచిపెట్టారనే ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కనుసన్నల్లోనే 17 మంది వైసీపీ కౌన్సిలర్లను నిర్బంధించి ఎన్నికకు రాకుండా చేస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికకు కనీసం 15 మంది కౌన్సిలర్లు ఉండాల్సి




ఉండగా.. 10 మంది కౌన్సిలర్లు మాత్రమే ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికను రద్దు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. అయితే తిరిగి ఎన్నిక ఎప్పుడు నిర్వాహిస్తామనే విషయాన్ని త్వరలోనే చెబుతామని తెలిపారు. రెండు సార్లు కోరం లేకపోతే కోరంతో సంబంధం లేకుండా ఎన్నిక నిర్వహించే నిబంధన ఉన్న నేపథ్యంలో తదుపరి ఏం చేయాలనే దానిపై ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని బట్టి ముందుకు వెళ్తామని అధికారులు చెబుతున్నారు. కాగా.. వైఎస్ చైర్మన్ ఎన్నిక వేళ తునిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మున్సిపల్ ఎన్నిక కోసం ఈరోజు ఉదయం 10 మంది టీడీపీ కౌన్సిలర్లు సమావేశానికి వచ్చారు. అయితే వైసీపీ కౌన్సిలర్లను మాత్రం రానీయకుండా నిర్బంధించారు. దీంతో టీడీపీ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికకు సిద్ధంగా ఉంటే వైసీపీ కౌన్సిలర్లను ఎందుకు దాచేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ కౌన్సిలర్లు దాచిన ప్రదేశానికి వెళ్లేందుకు టీడీపీ శ్రేణులు యత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను టీడీపీ కౌన్సిలర్లు తోసేశారు. అయితే టీడీపీ కౌన్సిలర్లు వెళితే ఘర్షణ జరిగే అవకాశం ఉండటంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై తెలుగు దేశం శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుసగా నాలుగు సార్లు ఎన్నికకు హాజరైనప్పటికీ వైసీపీ కౌన్సిలర్లు రాకపోవడంతో ఎన్నిక జరగడం లేదని టీడీపీ కౌన్సిలర్లు చెబుతున్నారు.

# పాపులారిటీ ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా

**సభ్య సమాజం అంగీకరిస్తుందని అనుకుంటున్నారా**

**యూ ట్యూబర్ రణ్‌వీర్ అల్హాదియాకు సుప్రీం మొట్టికాయలు**

న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి ::పాపులారిటీ ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా ...సభ్య సమాజం అంగీకరిస్తుందని అనుకుంటున్నారా.. అంటూ యూ ట్యూబర్ రణ్‌వీర్ అల్హాదియాకు సుప్రీం మొట్టికాయలు వేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియా పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. పాపులారిటీ ఉంటే ఏదైనా మాట్లాడతారా..? ఇలాంటి భాషను ఎవరైనా ఇష్టపడతారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. 'ఇదంతా అసభ్యత కాకపోతే ఇంకేంటి..? మీ మెదడులోని చెత్తనంతా ఆ ప్రోగ్రామ్ ద్వారా బయటపెట్టారు. ఇలాంటి ప్రవర్తన ఖండించదగినదని వ్యాఖ్యానించింది. . మీరు పాపులర్ అని చెప్పి, ఏదైనా మాట్లాడతా అంటే సమాజం ఆమోదించదు. ఇలాంటి భాషను ఎవరైనా ఇష్టపడతారా..? ఇలాంటి



వ్యక్తులకు కోర్టు ఎందుకు రక్షణ కల్పించాలని సుప్రీం ప్రశ్నించింది. రణ్‌వీర్‌ను తీవ్రంగా మందలించిన కోర్టు.. ఆ తర్వాత ఊరట కల్పించింది. ఇక ఈ వ్యవహారంలో మరో పోలీసు కేసు నమోదు చేయొద్దని ఆదేశాలు ఇచ్చింది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచివెళ్లే ప్రయత్నాలు చేయొద్దని రణ్‌వీర్‌ను హెచ్చరించింది. అలాగే యూట్యూబర్ తన పాస్‌పోర్టును మహారాష్ట్రలోని ఠాణె పోలీసులకు అప్పగించాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఎలాంటి షోలు చేయకూడదని తేల్చిచెప్పింది. అసలేం జరిగిందంటే.. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. దానిపైనే తాజాగా విచారణ జరిగింది. ఇటీవలే సుప్రీంకోర్టు సీజేఐ బాధ్యతల నుంచి రిటైరైన జస్టిస్ డీవై చంద్రచూడ్ కుమారుడు అభినవ్ చంద్రచూడ్.. రణ్‌వీర్ తరఫున వాదనలు వినిపించారు. నైతిక విలువల ప్రకారం తన క్లయింట్ వ్యాఖ్యలు సమర్థించనని, అయితే అతడిని హత్య చేస్తామంటూ బెదిరింపులు వస్తున్నాయని కోర్టుకు వెల్లడించారు. ఆ సమయంలో మహారాష్ట్ర, అస్సాం పోలీసులను ఆశ్రయించవచ్చని కోర్టు సూచించింది. అలాగే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని ఈసందర్భంగా కేంద్రాన్ని ప్రశ్నించింది. దానిపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసింది.

# భారత్‌లోకి టెస్లా ఆగమన సంకేతాలు

## రిక్రూట్‌మెంట్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి ::

భారత ఈవీ మార్కెట్‌లో ప్రవేశించాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న టెస్లా సంస్థ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో సిబ్బంది నియామకాలను ప్రారంభించింది. ఢిల్లీ, ముంబై నగరాల్లో వివిధ పోస్టుల్లో ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్టు లింక్డ్ఇన్ వేదికగా ప్రకటించింది. దీంతో టెస్లా రాక ఖాయమైంది. ఇటీవలే ప్రధాని మోడీ, ఎలన్ మస్క్ మధ్య చర్చలు సాగాయి. తరవాత ఈ ప్రకటన వెలువడింది. టెస్లా ప్రకటన ప్రకారం, సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతోంది. మగిలిన పోస్టులకు నియామకాలు ముంబైలో చేపడుతోంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టెస్లా భారత్‌లో నియామకాలు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. టెస్లా సంస్థ కొన్నేళ్లుగా భారత విపణిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. 40 వేల డాలర్లకు పైబడిన ఖరీదైన కార్లపై భారత్ ఇప్పటివరకూ 110 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీని విధించింది. ఇటీవల దీన్ని 70 శాతానికి తగ్గించింది. భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ చైనాతో పోలిస్తే చిన్నదే అయినా టెస్లాకు ప్రస్తుత పరిస్థితుల్లో కీలకంగా మారింది. భారత్‌లో గతేడాది లక్ష యూనిట్ల విద్యుత్ కార్లు విక్రయం కాగా చైనాలో ఈ సంఖ్య ఏకంగా 11 మిలియన్లు. అయితే, దశాబ్దం తరువాత



తొలిసారిగా టెస్లా కార్ల అమ్మకాలు తగ్గాయి. దీనికి చెక్ పెట్టేందుకు భారత మార్కెట్‌లో ఎంట్రీకి టెస్లా ప్రయత్నిస్తోందని సమాచారం. ఇటీవల డోనాల్ట్ ట్రంప్‌తో సమావేశం అనంతరం ప్రధాని మోదీ అమెరికాతో వాణిజ్యలోటుపై దృష్టి పెట్టేందుకు అంగీకరించారు. రక్షణ రంగ కొనుగోళ్ల పెంపు, ఎఫ్-35 యుద్ధ విమానాల డీల్ వంటివి తెరపైకి వచ్చాయి. ఇక ట్రంప్ కేబినెట్‌లో కీలకంగా మారిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే, మస్క్ వ్యక్తిగత హోదాలో మోదీని కలిశారా లేక అమెరికా ప్రభుత్వం తరుపున సమావేశమయ్యారా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్‌కు ప్రాధాన్యం పెరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ, ప్రభుత్వ అవసరాల మధ్య సరిహద్దు రేఖ చెరిగిపోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఇటలీ ప్రభుత్వ కమ్యూనికేషన్ కోసం స్పేస్‌ఎక్స్ సేవలు వినియోగించు కునేందుకు చర్చలు జరుగుతున్నట్టు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. డొనాల్డ్ ట్రంప్‌తో ఇటలీ ప్రధాని సమావేశం అనంతరం ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

# కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేశ్ కుమార్

## అర్ధరాత్రి దాటిన తరవాత రాష్ట్రపతి ఉత్తర్వులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి ::

భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. జ్ఞానేష్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. అంతకుముందు ఆయన హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ



పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తోసహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

**ఏపి ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తోంది**

**నీటిపారుదలశాఖ మంత్రుల భేటీలోమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్,**,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని.. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ. 4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ. 6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్.. పాలమూరు - రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల పక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

**హైదరాబాద్,**,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది




రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ. 15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు. 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ. 350 కోట్లు సీజ్ చేస్తాం. రూ. 183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ. 350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ. 183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

# నాగబాబుకోసం బీజేపీత్యాగం ?

**హైదరాబాద్,**,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: బీజేపీ ఏపీ రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తోంది అన్నది తెలిసిందే. బీజేపీకి ఉన్న సీట్లు ఎనిమిది మాత్రమే. కానీ బీజేపీ జాతీయ స్థాయిలో అధికారంలో ఉంది. అంతే కాదు ఆ పార్టీ వరుసగా దేశంలోని అన్ని రాష్ట్రాలను గెలుచుకుంటూ అత్యంత బలమైన పొజిషన్ లో ఉంది. దాంతో కూటమిలో బీజేపీ మాట చెల్లుబాటు అవుతోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఏపీలో ఒక రాజ్యసభ సీటు ఖాళీ అయింది. గత నెలలో వైసీపీ ఎంపీ వి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేయడం వెనక బీజేపీ పెద్దలు ఉన్నారని ప్రచారం సాగింది. పైగా రాజ్యసభలో బీజేపీకి ఎంపీల అవసరం ఉంది. దాంతో బలం పెంచుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ విధమైన ఎత్తుగడలలో భాగంగానే విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు అన్న చర్చ అయితే సాగింది. ఈ నేపథ్యంలో బీజేపీకే ఈ ఖాళీ అయిన రాజ్యసభ సీటు వెళ్తుంది అని మొదట్లో గట్టి ప్రచారం సాగింది. అది కూడా మాజీ సీఎం గా ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఇస్తారని కూడా ఊహాగానాలు వినిపించాయి. ఒక దశలో మెగాస్టార్ చిరంజీవిని మళ్ళీ పొలిటికల్ గా రీ ఎంట్రీ చేయించి ఆయనకు ఇస్తారని కూడా ప్రచారం సాగింది. కానీ ఈ మధ్యనే చిరంజీవి ఈ జన్మలో మళ్ళీ రాజకీయాల్లోకి రాను అని స్పష్టం చేశారు. అంతే కాదు తనకు బదులుగా తమ సోదరుడు పవన్ కళ్యాణ్ తన ఆశయాలను రాజకీయాల్లో నెరవేరుస్తారు అని కూడా చెప్పారు. దాంతో బీజేపీ మెగాస్టార్ మీద ఏమైనా ఆశలు పెట్టుకుంటే అవి కావు కుదరవు అని కచ్చితంగా రూఢీ అయినట్లు అయింది. ఈ నేపథ్యంలో బీజేపీకి నల్లారి ఒక ఆప్షన్ గా ఉంది.



అయితే బీజేపీకి మంచి మిత్రుడిగా ఉన్న జనసేన ఈ సీటు కోరుతోంది. పైగా మెగా ఫ్యామిలీకే ఆ సీటు అడుగుతోంది అని అంటున్నారు. మెగా బ్రదర్ నాగబాబు రాజ్యసభకు వెళ్ళేందుకు మార్గం సుగమం చేయాలని బీజేపీ పెద్దలను కూటమి మిత్రులు కోరుతున్నారని తెలుస్తోంది. ఏపీ నుంచి ఇప్పటికి మూడు ఖాళీలలో టీడీపీ నుంచి ఇద్దరు, బీజేపీ నుంచి ఒకరు రాజ్యసభకు వెళ్ళారు. మరి కీలకమైన మరో మిత్రుడిగా జనసేనకు ఈసారి ఆఫర్ ఇవ్వడం న్యాయం ధర్మం అని కూడా అంటున్నారు. పైగా నాగబాబు ఆయన పార్టీ జనసేన ఇప్పటికే బీజేపీకి అనకాపల్లి ఎంపీ సీటు త్యాగం చేశారు. ఇలా ఏ విధంగా చూసుకున్నా నాగబాబుకే ఈ రాజ్యసభ కట్టబెట్టడం కూటమి ధర్మంగా కనిపిస్తోంది అని అంటున్నారు. కళ్ళు మూసుకుంటే మరో పదిహేను నెలలలో అంటే 2026 జూన్ లో ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతాయి అందులో నుంచి బీజేపీ తన వాటా తీసుకోవచ్చు అని అంటున్నారు. దీంతో బీజేపీ పెద్దలు కూడా పునరాలోచనలో పడ్డారు అని అంటున్నారు. నాగబాబుకే ఈ సీటు ఇచ్చేందుకు అయితే సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది అని అంటున్నారు. మరో వైపు నాగబాబు కూడా రాజ్యసభకు వెళ్ళేందుకే ఆసక్తిని చూపిస్తున్నారు అని అంటున్నారు. 2028 జూన్ దాకా పదవీ కాలం ఉన్న ఈ ఎంపీ సీటును ఆయన బలంగా ఆశిస్తున్నారు అని అంటున్నారు. నాగబాబుని మంత్రిగా తీసుకుంటామని చంద్రబాబు ఆ మధ్య ప్రకటన చేసినా అది ఇపుడు అంత తొందరగా అయ్యే వ్యవహారంగా లేదని అంటున్నారు. కేవలం నాగబాబు కోసమే మంత్రి వర్గంలో మార్పులు చేయలేరని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఇంకా ఏడాది కూడా కాలేదని అందువల్ల ఇప్పట్లో మంత్రివర్గంలో చేరికలు అయినా మార్పులు అయినా ఉండవని అంటున్నారు. అలా చూసుకుంటే నాగబాబుకు ఏ పదవీ దక్కక అన్యాయమే జరుగుతుందని అందుకే ఆయనను ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటుని ఇచ్చి పెద్దల సభకు పంపించాలన్నదే తెలుగుదేశం అభిమతమని అంటున్నారు. పవన్ కూడా జాతీయ రాజకీయాల్లో తన సోదరుడు ఉండాలని బలంగా కోరుకుంటున్నారు. రేపటి రోజున కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరిగితే కచ్చితంగా నాగబాబుకు పదవి దక్కుతుందని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే బీజేపీ త్యాగం చేసి నాగబాబుకు ఈ సీటుని ఇస్తోంది అని అంటున్నారు. మరి ఈ ప్రచారంలో వాస్తవం ఎంత అన్నది చూడాల్సి ఉంది.

# ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

## పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు

## గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట..

**హైదరాబాద్,**,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో



సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు. అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మ్నొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు

**ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా**

**రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా**

**15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు**

**ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు**

**ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,**,ఫిబ్రవరి 18ఆంధ్రప్రగతి :: :పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు..



నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు దిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్



సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధం

- నేటినుండి ప్రతిష్టాత్మక టోర్నీ షురూ
- పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానున్న మెగా టోర్నీ
- నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోన్న ఇండియా
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఆఖరు ఐసీసీ టోర్నీ!!
- గంభీర్ కు కీలకం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ






ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. పాకిస్థాన్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే క్రికెట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనుంది. పాకిస్తాన్ ఈ మెగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండగా, భారతదేశం తన మ్యాచ్‌లను యుఎఇలో ఆడనుంది. ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి సెమీ-ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. టై బ్రేకింగ్ నిబంధనలతో పాటు, ఆసక్తికరమైన మ్యాచ్‌ల కారణంగా ఈ టోర్నమెంట్ క్రికెట్ అభిమానులకు గొప్ప అనుభూతిని అందించనుంది. 017 తర్వాత తిరిగి 2025లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం క్రికెట్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ వన్డే ఫార్మాట్ టోర్నమెంట్‌లో ఎనిమిది అత్యుత్తమ జట్లు పోటీపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ పాకిస్తాన్ ఈసారి ఈ మెగా ఈవెంట్‌ను ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి 19న కరాచీలో పాకిస్తాన్ %జం% న్యూజిలాండ్ మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో దుబాయ్‌లో ఆడనుంది. భారతదేశం తన అన్ని మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో ఆడుతుండటం విశేషం. మరోవైపు ఇటీవల కాలంలో ఏ టోర్నీకి లేనన్ని వివాదలు ఈ టోర్నీని చుట్టుముట్టాయి. ముఖ్యంగా భారత జట్టు పాక్ లో పర్యటించడంపై పీఠముడి బిగుసుకుంది. ఎట్టకేలకు ఐసీసీ జోక్యం చేసుకుని, హైబ్రీడ్ మోడల్లో ఈ టోర్నీని నిర్వహిస్తోంది. అంటే భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లోనే జరుగుతాయి. ఇక ఈ ఫార్మాట్ విజయవంతమైతే మరికొంతకాలం వన్డే క్రికెట్ మనుగడ సాగిస్తోంది. ఇప్పటికే చిన్న చితకా జట్లు తప్ప పెద్ద జట్లు వన్డేలను ఎక్కువగా ఆడటం లేదు. గతేడాది భారత్ కేవలం 3 వన్డేలు మాత్రమే ఆడటం గమనార్హం. కాసులు కురిపించే పొట్టి క్రికెట్ తోపాటు క్రేజ్ ఏమాత్రం తగ్గని టెస్టుల నిర్వహణకే బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డులు మొగ్గు చూపుతున్నాయి. ఐదేసి మ్యాచ్ ల చొప్పున టీ20లు, టెస్టు సిరీస్ లను నిర్వహిస్తున్న ఈ బోర్డులు.. వన్డేలను మాత్రం తూతూమంత్రంగా మూడు మ్యాచ్ లతో సిరీస్ లను నిర్వహిస్తున్నాయి. మెగాటోర్నీ విఫలమైతే వన్డేలను కూడా రెగ్యులర్ గా చూసే అవకాశముంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అభిమానులు వన్డేల పట్ల అంత ఆసక్తితో లేరు. ఈ మెగాటోర్నీ ద్వారా ఏదైనా అద్భుతాలు జరుగుతాయో చూడాలి. కాగా టీమిండియా మ్యాచులు దుబాయ్ లో జరగనున్నాయి. ఈ ట్రోఫీని ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో దుబాయ్ లో అడుగుపెట్టిన భారత జట్టు సాధన ప్రారంభించేసింది. గత రెండు రోజుల నుంచి నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, మహ్మద్ షమి, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శ్రేయస్ అయ్యర్ వంటి స్టార్ ప్లేయర్స్ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనున్నారు. కానీ గత కొంత కాలంగా వీరంతా నిలకడగా రాణించలేకపోతున్నారు. రీసెంట్ గానే ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ తో పాటు రంజీ ట్రోఫీతో కాస్త ఫామ్ లోకి వచ్చారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోని ప్రతీ ఆటగాడు సాధనలో తీవ్రంగా చెమటోడ్చుతున్నారు. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భారీ షాట్లు బాదడంపై ఫోకస్ పెట్టాడు. ప్రతీ బంతినీ సిక్స్ బాదేందుకు ప్రయత్నించాడు. 5 లేదా 6వ స్థానంలో అతడు బరిలోకి దిగే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు పేసర్ మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్ బంతులు సంధించారు. ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య ఆడారు. శ్రేయస్ పవర్ హిట్టింగ్‌పై బాగా ఫోకస్ పెట్టాడు. ఆదివారం ప్రాక్టీస్ సెషన్ లో హార్దిక్ పాండ్య బాదిన బంతి తగిలి గాయపడిన పంత్.. సోమవారం నెట్ సెషన్ లో అసౌకర్యంగా కనిపించాడు. వికెట్‌కీపింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేయలేదు. బ్యాటింగ్ కూడా అంతగా చేయలేకపోయాడు. మరోవైపు రోకోగా పేరు గాంచిన భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఇదే ఆఖరు ఐసీసీ టోర్నీగా నిలవనుంది. ఇప్పటికే వీళ్ల ఫామ్, ఆటతీరు అంతంతమాత్రంగా ఉండటంతో మరో ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే అవకాశం లేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది 2026 టీ20 ప్రపంచకప్ ఉన్నా, ఆ ఫార్మాట్ కు వీరిద్దరూ ఇప్పటికే గుడ్ బై చెప్పారు. ఇక వన్డే ప్రపంచకప్ 2027లో ఉన్నా, అప్పటివరకు ఫామ్ కాపాడుకుని, ఇదే ఉత్సాహంతో వీరిద్దరూ బరిలోకి దిగేది డౌటే. అప్పటికి రోహిత్ 40వ పడిలోకి చేరుకోగా, కోహ్లీ 39వ పడిలోకి ప్రవేశిస్తాడు. దీంతో ఈ టోర్నీలో సత్తా చాటి, మరో ఐసీసీ టోర్నీని ముద్దాడాలని ఈ ద్వయం భావిస్తోంది. ఒకవేళ ఈ టోర్నీని భారత్ నెగ్గితే, వీరిద్దరి నుంచి ఆశ్చర్యకరమైన నిర్ణయాలు (రిటైర్మెంట్)లాంటివి కూడా రావచ్చు. గతేగాది న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్ల చేతిలో చావుదెబ్బ తిన్న భారత్.. ఈ ఏడాది ఇంగ్లాండ్ పై లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ సిరీస్ ల్లో సత్తా చాటింది. ప్రస్తుతానికి గంభీర్ పరిస్థితి బాగానే ఉన్నా, మెగాటోర్నీలో టీమ్ విఫలమైతే మాత్రం అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. గతేడాది ప్రదర్శనపై ఇప్పటికే గంభీర్ పై వ్యతిరేకత రాగా, ఈ మెగాటోర్నీలో స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించడం తప్పనిసరి. లేకపోతే అతనిపై వేటు తప్పకపోవచ్చు. ఈ టోర్నీలో జట్ల విషయానికొస్తే, బలహీన జట్టుతో ఆస్ట్రేలియా బరిలోకి దిగుతోంది. ఐసీసీ టోర్నీ అంటే రెచ్చిపోయే ఈ జట్టును ఏమాత్రం తక్కువ అంచనా వేయకూడదు. గత కొంతకాలంగా ఆటతీరుతో విమర్శల పాలవుతున్న ఇంగ్లాండ్.. వన్డేల్లో ప్రమాదకరమైన జట్టు. హిట్టర్లతో నిండిన ఈ జట్టు తమదైన రోజున ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. సౌతాఫ్రికా బలంగానే ఉన్నా, బ్యాడ్ లక్కును జేబులో పెట్టుకుని తిరుగుతుంది. ఈ సారైన ఐసీసీ టోర్నీని దక్కించుకోవాలని భావిస్తోంది. ఆఫ్ఘానిస్థాన్ మ్యాగ్జిమం నాకౌట్ వరకు చేరవచ్చు. ఆతిథ్య పాక్.. బలహీనంగానే కనిపిస్తున్నా.. సొంతగడ్డ అనుకూలత కలిసి రావచ్చు. అస్థిరమైన ఆటతీరుకు కేరాఫ్ అడ్రస్ అయిన పాక్.. ఎప్పుడెలా ఆడుతుందో చెప్పడం కష్టం. న్యూజిలాండ్ ఇటీవల మంచి ఆటతీరును కనబరుస్తున్న ఫైనల్లో తడబడే అలావాటుంది. ఈ బలహీనతకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆఫ్గాన్ లాగే ఆటలో అరటిపండులా ఈ జట్టును పేర్కొనవచ్చు. మ్యాగ్జిమం నాకౌట్ కు చేరే అవకాశముంది, కానీ కష్టమే. ఇక టైటిల్ ను దక్కించుకోడానికి అన్ని రకాలుగా భారత్ కు అవకాశాలున్నాయి. పటిష్టమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్, జట్టు నిండా ఆల్ రౌండర్లు, ఒకే వేదిక పై టోర్నీ అంతా ఆడటం, జట్టంతా సూపర్ ఫామ్ లో ఉండటం సానుకూలాంశాలు. అయితే స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శిస్తే టోర్నీని ఈజీగా కైవసం చేసుకుంటుంది. ఈనెల 19 నుంచి పాక్-కివీస్ మ్యాచ్ తో టోర్నీ ప్రారంభమవుతుండగా, 20న బంగ్లాదేశ్, 23న పాక్, మార్చి 2న న్యూజిలాండ్ తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.



## విశాఖలో 2 ఐపీఎల్ మ్యాచ్‌లు

సుదీర్ఘ విరామం తరువాత విశాఖలో ఐపీఎల్ సందడి నెలకొనబోతుంది. ఈ మేరకు ఈ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎట్టకేలకు విశాఖ వేదికగా రెండు మ్యాచ్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. గత కొద్ది రోజులుగా వన్ డే, టెస్ట్ మ్యాచ్ తప్ప ఐపీఎల్ మ్యాచ్లు విశాఖలో నిర్వహించలేదు. ఈ నేపథ్యంలోనే ఈ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మార్చి మాసాంతంలో రెండు ఐపీఎల్ మ్యాచ్లు ఉత్తరాంధ్ర క్రీడాభిమానులకు వినోదాన్ని పంచనున్నాయి. ఇందులో భాగంగా మార్చి 24న తొలి ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఇక మార్చి 30న ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ (హైదరాబాద్) జట్ల మధ్య రెండో మ్యాచ్ నిర్వహించనున్నారు. విశాఖలో ఏసీఏ-వీడీసీఏ స్టేడియం ఎన్నో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లకు ఆతిథ్యమిచ్చిన ఘనత దక్కించుకుంది. ప్రశాంతమైన విశాఖ సాగర తీరంలో క్రికెట్ మ్యాచ్లు ఆడేవారితో పాటు తిలకించేందుకు కూడా ఒకవైపు క్రీడాకారులు, మరోవైపు క్రీడాభిమానులు అమితంగా ఇష్టపడతారు. అంతేకాకుండా విశాఖలో మ్యాచ్ ల నిర్వహణ ఎంతో సాఫీగా సాగుతుంది. ఆపై జిల్లా అధికార యంత్రాంగంతో పాటు పోలీసు యంత్రాంగం కూడా క్రికెట్ మ్యాచ్లను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారు.




## స్మృతి సంచలన ఇన్నింగ్స్

- ఆర్సీబీ ఖాతాలో రెండో విజయం




డబ్ల్యూపీఎల్ తాజా సీజన్లో దూకుడు మీదున్న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటుతోంది. టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. సోమవారం వడొదర వేదికగా జరిగిన లీగ్ మ్యాచ్ లో ఎనిమిది వికెట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ ను చిత్తు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. 19.3 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (22 బంతుల్లో 34, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. అయితే మిగతా బ్యాటర్లు రాణించక పోవడంతో ఢిల్లీ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. బౌలర్లలో రేణుకా సింగ్, జార్జియా వారెహిమ్ లకు మూడేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను కేవలం 16.2 ఓవర్లలో 146 -2తో బెంగళూరు ఛేదించింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ స్మృతి మంధాన విధ్వంసకర ఇన్నింగ్స్ (47 బంతుల్లో 81, 10 ఫోర్లు, 3 సిక్సర్లు)తో సత్తా చాటడంతో మరో 22 బంతులు మిగిలి ఉండగానే ఆర్సీబీ విజయం సాధించింది. శిఖా పాండే పొదుపుగాబౌలింగ్ చేసి, ఒక వికెట్ సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండు విజయాలతో పట్టికలో అగ్రస్థానాన్ని మరింతగా ఆర్సీబీ పటిష్టం చేసుకుంది. రేణుక సింగ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. బ్యాటింగ్ కు అనుకూలంగా ఉన్న పిచ్ పై ఢిల్లీ బ్యాటర్లు మెరవలేక పోయారు. ఆరంభంలోనే స్టార్ బ్యాటర్ షెఫాలీ వర్మ డకౌట్ అయ్యింది. కెప్టెన్ మెగ్ ల్యానింగ్ (17) నెమ్మదిగా ఆడింది. ఉన్నంతలో జెమీమా దూకుడుగా ఆడి ఆ తర్వాత పెవిలియన్ కు చేరింది. ఈ దశలో అన్నాబెల్ సదర్లాండ్ (19), వికెట్ కీపర్ బ్యాటర్ సారా బ్రైస్ (23) జట్టును ఆదుకునే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఈ మ్యాచ్ లో ఐదుగురు ఓవర్ సీస్ ప్లేయర్లతో ఢిల్లీ బరిలోకి దిగడం విశేషం. ఆస్ట్రేలియాకు చెందిన ల్యానింగ్, సదర్లాండ్, జెస్ జోనాసెన్ , దక్షిణాఫ్రికాకు చెందిన మారిజానే కాప్, స్కాంట్లాండ్ ప్లేయర్ సారా బ్రైస్ లకు తుదిజట్టులో చోటు కల్పించారు. బౌలర్లలో కిమ్ గార్త్, ఏక్తా బిస్త్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో ఆర్సీబీకి అదిరే ఆరంభం దొరికింది. స్మృతి దూకుడైన ఆటతీరు ప్రత్యర్థి బౌలర్లు బెంబేలెత్తారు. బౌండరీల వర్షం కురిపించి, కేవలం 27 బంతుల్లోనే స్మృతి ఫిఫ్టీ చేసుకుంది. స్మృతి జోరుకు పవర్ ప్లేలోనే 57 పరుగులును పిండుకున్న ఆర్సీబీ.. వంద పరుగులను కేవలం 10 ఓవర్లలోనే సాధించింది. మరో ఎండ్ లో ఓపెనర్ డేని వ్యాట్ హెూడ్జ్ (42) యాంకర్ రోల్ పోషిస్తూ, స్మృతికి ఎక్కువగా స్ట్రైక్ ఇచ్చింది. దీంతో తొలి వికెట్ కు రికార్డు స్థాయిలో 107 పరుగులు జతయ్యింది. మరో ఎండ్ లో స్మృతి రెచ్చిపోవడంతో టార్గెట్ వేగంగా కరుగుతూ వచ్చింది. విజయానికి మరో 9 పరుగుల దూరంలో ఉండగా స్మృతి ఔటయ్యింది. స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో ఆమె ఔటయ్యింది. ఎలీస్ పెర్రీ (7 నాటౌట్), రిచా ఘోష్ (11 నాటౌట్)) జట్టును వేగంగా విజయ తీరాలకు చేర్చారు. తెలుగు ప్లేయర్ అరుంధతి రెడ్డికి ఒక వికెట్ దక్కింది.



## జట్టును వీడిన భారత్ బౌలింగ్ కోచ్

- వ్యక్తిగత కారణాలతో మోర్నీ మోర్కెల్ దూరం


ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమ్‌ఇండియాకు షాకింగ్ న్యూస్? అందింది. ఆ జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల దుబాయ్ వీడారు. తన తండ్రి మరణం వల్ల ఆయన దుబాయ్ నుంచి స్వదేశానికి పయనమైనట్లు క్రికెట్ వర్గాల సమాచారం. ఈ విషయం తెలుసుకున్న క్రీడాభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఈనెల 15న టీమ్‌ఇండియాతో పాటు మోర్కెల్ దుబాయ్ చేరుకున్నాడు. అక్కడ జరిగిన కొన్ని ట్రైనింగ్ సెషన్లలోనూ పాల్గొన్నాడు. అయితే సోమవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు మాత్రం మోర్కెల్ రాలేదు. అయితే అనివార్య కారణాల వల్ల అతడు జట్టును వీడినట్లు ఆ తర్వాత వార్తలు వచ్చాయి. కానీ అతడు ఎప్పుడు తిరిగి వచ్చే దానిపై ఇంకా క్లారిటీ లేదు. అతడు లేకపోవడం ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియాకు ఓ పెద్ద లోటేనంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఆ తర్వాత తన తండ్రి మరణంతో మోర్నీ మోర్కెల్ దుబాయ్ నుంచి స్వదేశానికి పయనమైనట్లు సమాచారం అందింది. అయితే అతడు తిరిగి ఎప్పుడు వస్తాడనే విషయంపై మాత్రం స్పష్టత రాలేదు. ప్రస్తుతం మోర్నీ మోర్కెల్ జట్టుతో లేకపోవడం.. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు లోటేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రజత్‌ను కెప్టెన్‌గా నియమించడం సమర్ధనీయమే

- మాజీ క్రికెటర్ కమ్ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తాజాగా తమ కెప్టెన్ ను ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024 మెగావేలానికి ముందు ఆటగాళ్లను విడిచి పెట్టి విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, యశ్ దయాల్ లను రిటైన్ చేసుకుంది. ఇప్పుడు రిటైన్ చేసుకున్న ఆటగాళ్లలో రజత్ ను కెప్టెన్ గా ప్రకటించి, అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. నిజానికి గతేడాది కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ను రిలీజ్ చేసినప్పుడే కోహ్లీని కెప్టెన్ గా ప్రకటిస్తారని అందరూ గెస్ చేశారు. అందరి అంచనాలను తల కిందులు చేస్తూ, రజత్ ను కెప్టెన్ గా ప్రకటించింది టీమ్ యాజమాన్యం. ఇక ఆర్సీబీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ క్రికెటర్ కమ్ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ సమర్థిస్తున్నాడు. ఈ నిర్ణయం కోహ్లీకి మేలు చేస్తుందని వ్యాఖ్యానించాడు. తనపై ఎలాంటి ఒత్తిడి లేకుండా క్రికెట్ ఆడగలడని తెలిపాడు. గతేడాది టీ20ఐలకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఆసక్తికరంగ ఉండబోతుంది వ్యాఖ్యానించాడు. భారత టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, కోహ్లీలు భారత క్రికెట్ కు బ్రాండ్ల వాంటివారని, వచ్చే ఐపీఎల్ సీజన్లో ఇద్దరిపై కెప్టెన్సీ భారం లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడతారని మంజ్రేకర్ తెలిపాడు. వీరిద్దరూ గతేడాది టీ20ఐల నుంచి నిష్క్రమించారని, దీంతో మరింతగా ఫియర్ లెస్ క్రికెట్ ఆడతారని విశ్లేషించాడు. ఇక ఐపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుకు ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. 17 సీజన్లుగా ఆడుతున్న ఒక్క టైటిల్ గెలవకపోయినా, ప్రతి ఏడు ఫ్యాన్ బేస్ పెరుగుతుందే తప్ప తరగడం లేదు. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆ జట్టు తరపున ఆడుతుండటంతో సీజన్ జరుగుతున్నప్పుడల్లా ఈ సాలా కప్ నమ్దే అనే స్లోగన్ వినిపించడం పరిపాటిగా మారిపోయింది. అందరూ ఊహించినట్లుగా కాకుండా రజత్ ను కెప్టెన్ గా ఎన్నుకుని షాకిచ్చింది. నిజానికి కోహ్లీని ఈ సీజన్ కు కెప్టెన్ గా చేస్తారని అందరూ భావించగా, అందుకే మెగావేలంలో శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ లాంటి కెప్టెన్సీ మెటిరీయల్ ప్లేయర్లు ఉన్నప్పటికీ వారిని కొనుగోలు చేయలేదని విశ్లేషించారు. తాజా నిర్ణయంతో ఆర్సీబీ కొత్త వ్యూహాన్ని రచించినట్లు తెలుస్తోంది. నిజానికి తమ టీమ్ విషయానికి వస్తే కెప్టెన్సీపై పెద్దగా ఆలోచించబోమని జట్టు డైరెక్టర్ మో బొబాట్ పేర్కొన్నాడు. తామంతా జట్టుగా విజయాలు సాధిస్తామని భావిస్తామని, అందులో ప్రత్యేకంగా కెప్టెన్ గా ఎవరుండాలనే విషయంలో అంతగా ఆలోచించబోమని, క్రికెట్ అనేది టీమ్ ప్లే అని, దానికి కట్టుబడే నిర్ణయాలు తీసుకుంటామని తెలిపాడు. మైదానంలో చురుకుగా కదిలి, యాక్టివ్ గా ఉండే కోహ్లీలాంటి ప్లేయర్ కు కెప్టెన్సీ అనే టైటిల్ అవసరం లేదని, నిత్యం జట్టును ముందుకు నడిపిస్తుంటాడని వ్యాఖ్యానించాడు. కోహ్లీలో నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయని, దీంతో రజత్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదని పేర్కొన్నాడు.



# అల్లుఅర్జున్‌తో రొమాన్స్ చేయనున్న జాన్వీకపూర్


ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నటించిన పుష్ప-2 మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. పుష్ప తర్వాత బన్నీ ఏం సినిమా చేయబోతున్నాడనే చర్చ సాగుతున్నది. సమాచారం మేరకు అల్లు అర్జున్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేయనున్నాడనే వార్త తెగ వైరల్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉందని.. ఈ మూవీని పక్కన పెట్టి బన్నీ తమిళ ప్రముఖ దర్శకుడు అట్లీతో సినిమా చేయనున్నాడని ప్రచారం జరుగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. చాలారోజులుగా బన్నీతో అట్లీ సినిమా చేయాలనుకుంటున్నాడు. ఇద్దరి కాంబోలో హై యాక్షన్ సినిమా తెరకెక్కించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే వివరాలను ప్రకటించనున్నారు. ఇక అల్లు అర్జున్‌తో జాన్వీ కపూర్ రొమాన్స్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ అధికారిక ప్రకటన చేయలేదు. జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది.

# ఆయన నాకు దైవంతో సమానం



మెగాస్టార్ చిరంజీవి తనకు, తన కుటుంబానికి దైవంతో సమానం అని చెబుతోంది హీరోయిన్ ఊర్వశీ రౌతెల ఆయన మాకు ఏమీ కారు.. సినిమాలో నటించిన చిన్న పరిచయం అంతే. కానీ కష్టంలో ఎంతో అండగా నిలిచారు. అందుకే ఆయన్ను దైవంలా భావిస్తున్నామని, తమ బలానికి ఆయనొక లైట్‌హౌస్ లాంటివారని అంటోంది ఊర్వశీ. ఇంతకీ ఏం జరిగిందంటే. ఇటీవల ఊర్వశీ తల్లి మీను రౌతెల ఆస్పత్రి పాలైంది. ఆమె ఎడమ కాలిలో ఎముకలో ఇంట్రా ఆర్టిక్యూలర్ ఫ్రాక్చర్ అయింది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పగా ఊర్వశీ చిరంజీవిని సహాయం కోరింది. అందుకు స్పందించిన చిరంజీవి కోల్‌కత్తా అపోలో ఆస్పత్రి బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేశారు. డాక్టర్లు సర్జరీ చేయడంతో ఆమె ఆ సమస్య నుంచి గట్టెక్కింది. ఈ విషయమై తమ కుటుంబం చిరంజీవికి జీవిత కాలం రుణపడి ఉంటామని చెబుతోంది. "చిరంజీవిగారి సేవా కార్యక్రమాల గురించి ఎంతో విన్నాను. 'వాల్తేరు వీరయ్య' సాంగ్ షూటింగ్‌లో నేను ఆయన్ను ఎంతో గమనించాను. ఆపద అన్నవారికి నేను చూస్తుండగానే ఎంతో సాయం అందించారు. ఆ సాయం నా వరకూ కూడా వచ్చింది. అమ్మ ఎడమ కాలి ఎముకకు పెద్ద సమస్యే వచ్చింది. ట్రీట్‌మెంట్ విషయంలో ఎక్కడా సరైన సమాధానం దొరకలేదు. అప్పుడు చిరంజీవిగారి సాయం కోరాను. ఎంతో మొహమాటంగా అడిగాను.

# ఆ రెండు సినిమాల్లో నటించడం నా అదృష్టం : నిధిఅగర్వాల్



నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. 'హరిహర వీరమల్లు' లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హర్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే 'ది రాజా సాబ్' చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం" అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఆ సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ప్రభాస్ ఫన్నీ పర్సన్. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆతురతగా ఎదురుచూస్తున్నా" అని అన్నారు.



# భాగ్యశ్రీకి వరుస ఆఫర్లు


ఔరా అనిపించే ఔరంగబాద్ అందం భాగ్యశ్రీ బోర్సే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ అగ్ర కథానాయకుడు సూర్య సరసన నటించే ఛాన్స్ ఈ ముద్దుగుమ్మని వరించినట్టు చెన్నై మీడియాలో బలంగా వార్తలొస్తున్నాయి. సూర్య కథానాయకుడిగా తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఖాయం అయ్యిందట. మే నెలలో షూటింగ్ మొదలు కానున్నట్టు సమాచారం. తొలి సినిమా 'మిస్టర్ బచ్చన్' ఫలితం ఎలా ఉన్నా.. భాగ్యశ్రీబోర్సే మాత్రం అందంతో మార్కులు కొట్టేసి యూత్‌ని కట్టిపడేసింది. అందుకే ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'కాంత' సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్నది భాగ్యశ్రీబోర్సే. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. రామ్ పోతినేని హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేం మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీనే కథానాయిక. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న 'కింగ్‌డమ్'లోనూ భాగ్యశ్రీనే హీరోయిన్. ఈ లైనప్‌ని బట్టి చూస్తుంటే.. ఈ ముద్దుగుమ్మకు మహర్దశ మొదలైందనిపిస్తుంది.

# దిల్‌రుబా రొమాంటిక్ ఫ్లేవర్: 'హే జింగిలి' అంటూ మ్యూజికల్ మ్యాజిక్!

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం ఇటీవల మళ్ళీ డిఫరెంట్ సినిమాలతో ఫామ్ లోకి వచ్చాడు. 'క' సినిమాతో బాక్సాఫీస్ వద్ద మొదటిసారి 25 కోట్ల మార్క్ ను టచ్ చేయడం విశేషం. ఇక ఆ సినిమా అనంతరం మళ్ళీ డిఫరెంట్ కాన్సెప్ట్ లతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నాడు. ఇప్పుడు తన కొత్త చిత్రం దిల్‌రుబా కోసం సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా మాస్, యూత్ ఆడియెన్స్‌ను ఆకర్షించేలా రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతుందని టీజర్ ద్వారా స్పష్టమైంది. మార్చి 14న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా, ఇప్పటికే తొలి సింగిల్ 'అగ్గిపుల్లే' పాటతో హైప్‌ను పెంచేసింది. ఇప్పుడు రెండో పాట 'హే జింగిలి'ని రిలీజ్ చేయడం అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచింది. ఈ లేటెస్ట్ మెలోడీకి సామ్ సి ఎస్ అందించిన ట్యూన్ ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రేమలో ఉన్నవారి అనుభూతులను అందంగా చెప్పేలా భాస్కర భట్ల రాసిన సాహిత్యం హార్ట్‌టచింగ్‌గా ఉంది. 'నచ్చావులే మచ్చలేని జాబిలమ్మ, నీవల్లనే ఎత్తాను చూడు కొత్త జన్మ...' అనే లైన్స్ కూడా వినసొంపుగా ఉన్నాయి. ఈ పాటలో కిరణ్ అబ్బవరం, రుక్సార్ ధిల్లాన్ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ హైలైట్ అవుతోంది. మ్యూజిక్‌తో పాటుగా విజువల్స్ కూడా క్లాసీగా ఉండటంతో, ఈ పాట ప్రేక్షకులను మైమరపింపజేస్తోంది. కిరణ్ అబ్బవరం తన లుక్‌లో స్టైలిష్ మార్పు తీసుకురావడంతో పాటు, ఈ సినిమాలో మరింత మ్యాచుర్డ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పాటలో ఆయన చేసిన సింపుల్ డాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి. రుక్సార్ ధిల్లాన్ గ్లామర్, నాజూకుతనం, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమా స్థాయిని పెంచేలా ఉంది. దర్శకుడు విశ్వ కరుణ్ ఈ సినిమాను అద్భుతమైన విజువల్స్‌తో రిచ్‌గా మలచినట్లు సాంగ్స్ చూస్తుంటే అర్థమవుతోంది. సినిమాటోగ్రఫీ డేనియల్ విశ్వాస్ హ్యాండిల్ చేయగా, ఎడిటింగ్ బాధ్యతలను ప్రవీణ్ కె ఎల్ నిర్వర్తిస్తున్నారు. నిర్మాణ పరంగా శివం సెల్యులాయిడ్స్, యూడ్లీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తుండటంతో, ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉంటాయని అర్థమవుతోంది. ఇప్పటికే రిలీజైన టీజర్, పాటలు సినిమాపై మంచి అంచనాలు నెలకొల్పాయి. ముఖ్యంగా రొమాంటిక్ థ్రిల్లర్‌గా కొత్త వేవ్‌ను తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కిరణ్ అబ్బవరం గతంలో మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నప్పటికీ, దిల్‌రుబా పూర్తిగా కొత్త జానర్‌లో ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మూవీ ద్వారా కిరణ్ అబ్బవరం మరోసారి తన మాస్ యూత్ క్రేజ్‌ను నిలబెట్టుకోవాలని చూస్తున్నాడు. 'హే జింగిలి' మెలోడీ హిట్‌గా నిలవడంతో పాటు, సినిమా రిలీజ్ వరకు హైప్‌ను కొనసాగించేలా ఉంది. ఇక మార్చి 14న ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.




# కమల్‌ను ఆదుకున్న ఇళయరాజా



ఇసై జ్ఞాని ఇళయరాజా బహుముఖ ప్రజ్ఞాశాలి. కమల్ హాసన్ సొంత అన్నలాగా భావిస్తారు. కమల్ హాసన్ స్టార్ గా ఎదిగే క్రమంలో ఘనవిజయం సాధించిన అనేక చిత్రాలు ఇళయరాజా స్వరకల్పనలో వెలుగు చూశాయి. కమల్ హాసన్ తమ 'రాజ్ కమల్' బ్యానర్ పై రూపొందించిన పలు చిత్రాలకు ఇళయరాజా స్వరాలతోనే సాగారు. కమల్ నిర్మాతగా రూపొందిన తొలి చిత్రం 'రాజాపారవై'కి, ఆ సినిమా తెలుగు వర్షన్ 'అమవాస్య చంద్రుడు' కు కూడా ఇళయరాజానే స్వరకల్పన చేశారు. ఆ తరువాత కమల్ నిర్మించిన చిత్రాలలో 'సతి లీలావతి' వరకు ఇళయరాజానే బాణీలు కట్టారు. 'ద్రోహి' సినిమాలకు కమల్ వేరే మ్యూజిక్ డైరెక్టర్స్ తో సాగారు. అలాగే తన దర్శకత్వంలో నిర్మించి, నటించిన 'హే రామ్' చిత్రానికి తొలుత ప్రఖ్యాత వయొలినిస్ట్ ఎల్.సుబ్రహ్మణ్యంతో మ్యూజిక్ కంపోజ్ చేయించారు కమల్. మరి టైటిల్స్ లో ఇళయరాజా పేరు కనిపిస్తుంది కదా! అదెలా అంటే అక్కడే ఉంది అసలు కథ. కమల్ హాసన్ సూచనల మేరకు ఎల్.సుబ్రహ్మణ్యం 'హే రామ్'కు బాణీలు కట్టారు. సుబ్రహ్మణ్యం స్వరాలతోనే సాగిన పాటలను కూడా చిత్రీకరించారు. అయితే ఫైనల్ సౌండ్ మిక్సింగ్ కు వచ్చే సరికి సుబ్రహ్మణ్యం పేచి పెట్టారు. తనకు కోటి రూపాయలు ఇస్తేనే చేస్తానని అన్నారు. సినిమా పూర్తయ్యే సమయానికి అంత సొమ్మును ఒక్క సంగీత దర్శకునికే చెల్లించే పరిస్థితి కమల్ వద్ద లేదు. దాంతో తాను అన్నగా అభిమానించే ఇళయరాజా వద్దకు వెళ్ళారు కమల్. సుబ్రహ్మణ్యం బాణీలతో రూపొందిన పాటల చిత్రీకరణ కూడా పూర్తయిందని, వాటిని తొలగించి, ఇళయరాజా ట్యూన్స్‌తో రూపొందే పాటలను మళ్ళీ షూట్ చేస్తానని కమల్ అన్నారు. అయితే మళ్ళీ అది కమల్‌కు ఖర్చుతో కూడుకున్న పని అవుతుంది కదా అని ఇళయరాజా ఓ ఆలోచన చేశారు. తెరకెక్కించిన ఆ పాటలను తొలగించకుండానే, సుబ్రహ్మణ్యం మ్యూజిక్ ఉపయోగించకుండా తన స్వరాలతో పాటలు కంపోజ్ చేస్తానని ఇళయరాజా తెలిపారు. అలా కమల్‌కు ఖర్చు పెరగకుండా ఇళయరాజా ఆదుకున్నారు.